పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబర్ 15, 2018.

## స్వైన్ ఫ్లూ పట్ల అప్రమత్తం.

జిల్లాలో స్వైన్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున వివిధ శాఖల అధికారులకు సూచించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వైన్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి సూచనలు వచ్చాయని జిల్లాలో ఇప్పటి వరకు స్వైన్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని, అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల ముందు జాగ్రత్త చర్యలు అవసరమన్నారు. జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలల్లో అనుమానాస్పద స్వైన్ ఫ్లూ కేసులు డెంగ్యూ కేసులు వివరాలును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలని, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలను జాయింట్ కలక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద కేసులు నమోదు అయితే వెంటనే వైద్య బృందాలను పంపాలని డియంహెచ్ఓ ను జేసి ఆదేశించారు. ఈ వ్యాధులపై అవగాహన కల్పించడానికి పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని జేసి సూచించారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలు పారిశుధ్య పనులు చేపట్టడం వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడం చేయాలన్నారు.జిజిహెచ్‌లో అత్యవసర కేసుల నిమిత్తం హెచ్1ఎన్1 వార్డు ఏర్పాటు చేసి 20 బెడ్స్ కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని, వాటికి అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉంచామని జేసి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.యం.రాఘవేంద్రరావు మాట్లాడుతూ స్వైన్ ఫ్లూ లక్షణాలైన జలుబు, ఆయాసం, వాంతులు, విరోచనాలు ఉన్న కేసుల్లో వెంటనే స్వైన్ ఫ్లూ పరీక్షలు చేయించాలని సూచించారు. కాకినాడ జిజిహెచ్ లో స్వైన్ ఫ్లూ నిర్ధారణ కోసం ఆర్‌టిపిసిఆర్ టెస్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వ్యాధి నిరోధక చర్యల్లో భాగంగా ఎప్పటికప్పుడు చేతులు కడుగు కోవడం , ఎక్కువ జనాభా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండడం, అదే విధంగా ఇతరులు సెల్‌ఫోన్‌ల వినియోగం, కరచాలనం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు.

## హైరిస్కు గర్భిణీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలి.

జిల్లాలో గుర్తించిన హైరిస్క్ గర్భిణీలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్య శాఖాధికారులు చర్యలు చేపట్టాలని జేసి మల్లిఖార్జున సూచించారు. ఈ మేరకు జిల్లాలోని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవల రికార్డులను నిర్వహించాలని వీరికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత సిబ్బంది పై శిక్షలు తప్పవని జేసి హెచ్చరించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో గుర్తించిన హైరిస్కు గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల వైద్య ఆరోగ్యశాఖాధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో డియంహెచ్ టిఎస్ఆర్ మూర్తి, లెప్రసీ, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా. యం.పవన్ కుమార్, డా. మల్లిక్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )